బచ్చన్నపేటలో బతుకమ్మ ఆడుతున్న వైద్యులు, సిబ్బంది

ప్రభుత్వ దవాఖానలో బతుకమ్మ సంబురాలు

బచ్చన్నపేట, అక్టోబర్ 7 : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో సోమవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో వైద్యులు, సిబ్బంది బతుకమ్మలతో ఆడిపాడారు. రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి అందులో గౌరమ్మను ప్రతిష్ఠించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సృజన, మానస, ఝాన్సీరెడ్డి, అరుణ, రమ్య, స్టాఫ్‌నర్సు రోహిణి, జ్యోతి, జయశ్రీ, శ్వేత, కవిత, సీహెచ్‌వో జంగమ్మ, అనురాధ, లలిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వ్యాపారి రామిని హరీశ్ దాతృత్వం..

రెండోసారి బాడీ ఫ్రీజర్ బాక్స్ వితరణ

హరీశ్ అందించిన ఫ్రీజర్ బాక్స్

జనగామ, అక్టోబర్ 07 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి రామిని హరీశ్ మరోసారి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. స్థానిక అంబేద్కర్ సేవా సమితికి రెండోసారి డెడ్‌బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను అందించారు. కరోనా సమయంలో అందించిన ఫ్రీజర్ బాక్స్ పాడై పోవడంతో సోమవారం కొత్త ఫ్రీజర్‌ను అందించారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు ఉచితంగా రెండు అంబులెన్స్ సర్వీసులను సమకూర్చి వైరస్ సోకిన వారిని ఆస్పత్రిలో చేర్పించడం, సేవ చేసే వారికి పీపీ కిట్లను అందించి అండగా నిలిచారు. కరోసాతో చనిపోయిన వారి పార్థివదేహాలను వారి స్వస్థలాలకు పంపడం సహా దహన సంస్కారాలకు కుటుంబ సభ్యులు ముందుకు రాకుంటే స్వయంగా అంతిమ సంస్కారాలు నిర్వహించడంలోనూ సహకారాన్ని అందించారు. రామిని హరీశ్ అంబులెన్స్, ఫ్రీజర్, పీపీ కిట్లు సమకూర్చిస్తే జిల్లా కేంద్రానికి చెందిన రికార్డుస్థాయి రక్తదాతగా పేరున్న అంబేద్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు మల్లిగారి రాజు మూడేళ్లుగా ఫ్రీజర్ నిర్వహణ బాధ్యతలతో సేవలందిస్తున్నారు. కరోనాతో మృతి చెందిన వారిని తాకేందుకు కుటుంబీకులు సైతం ముందుకురాని సమయంలో స్వయంగా వారి అంతిమ దహన సంస్కారాలు నిర్వహించి మల్లిగారి రాజు మానవత్వాన్ని చాటుకున్నారు.

ప్రమోద్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఆవోపా సామాజిక సేవ అభినందనీయం

జఫర్‌గఢ్, అక్టోబర్ 7 : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం, అనుబంధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాలకు అతిథులుగా ప్రమోద్‌కుమార్, వాసవీ వనితా క్లబ్ జిల్లా అధ్యక్షురాలు పడకంటి వరూధిని హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఆర్యవైశ్య సంఘం బాధ్యులు సన్మానించి, మెమొంటోలను అందించారు. ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజు జఫర్‌గఢ్‌లో ఆర్యవైశ్య సంఘం అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి, రేవూరి రమేశ్, గందె సోమన్న, అంచూరి యుగేందర్, బోనగిరి శ్రవణ్‌కుమార్, దాంపెట్టి సోమేశ్వర్, బజ్జూరి సుధీర్, పాలకుర్తి రాజన్న, బజ్జూరి మణికంఠ, ఇమ్మడి అశోక్, గందె సీతా రాములు, రాజ్‌కుమార్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-326343

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పాలస్తీనాపై యుద్ధాన్ని నివారించాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 7 : పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం ఆపాలని సీపీఎం, సీపీఐ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు. మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ఇజ్రాయిల్ అక్రమంగా పాలస్తీనాలోకి చొరబడి అనేక మంది పౌరులను హతమారుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్‌కు సహకరిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని ప్రజలు ఎదురించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు, అరుణ, శ్రీశైలం, బాలరాజు, ఐలయ్య, రాజు, రమేశ్, బూడిద గోపి, జోగు ప్రకాశ్, చందు, ఉపేందర్, మిట్యానాయక్, లింగం, లలిత పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు సహకరించాలి : ఎస్సై

పాలకుర్తి రూరల్,అక్టోబర్ 7: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై ఎం లింగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దర్దేపల్లిలో ఘనపురం దండయ్య, శ్రీనివాస్ జ్ఞాపకార్థం అతడి కుమారుడు ఎల్లయ్య రెండు బారికేడ్లను అందించారు. వాటిని ఎస్సై లింగారెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దాత ఘనపురం ఎల్లయ్య, మాజీ సర్పంచ్ భూమండ్ల దండయ్య, ఘనపురం పవన్, ఘనపురం చిన్న ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా ఆదేశం

ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, అక్టోబర్ 7 : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. 'ప్రజావాణి' కార్యక్రమంలో సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి ఆయన 44 మంది అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రఘునాథపల్లి మండలం మేకలగట్టుకు చెందిన కుమార్ తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా రావాల్సిన భూమిని తన సోదరుడు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఫిర్యాదు చేశాడు. కొడకండ్ల మండలం రామన్నగూడేనికి చెందిన రవి, పాండు, శంకర్ తమ గ్రామంలోని బంజరుకుంట కట్ట సర్వే నంబర్ 703లో అక్రమంగా నిర్మించిన గుడిని తొలగించాలని కలెక్టర్‌ను కోరారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం తాటికొండకు చెందిన రాజమ్మ తనకు సంబంధించిన ఎకరం భూమిని ఇతరులు అక్రమంగా పట్టా చేసుకున్నారని, తనకు న్యాయం చేయాలని అర్జీ అందజేశారు. జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్‌కు చెందిన బైరగోని కళావతి తమ ఇంటి నిర్మాణం అనుమతి విషయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వ్యవహరించిన తీరుపై అర్బన్ పీఎస్‌లో ఫిర్యాదు చేసి మూడు నెలలవుతున్నా కార్యదర్శిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, డీఎస్ వెంకన్న, జడ్పీ సీఈవో సరిత, డీఆర్డీవో వసంత, సీపీవో శ్రీనివాస్, డీఈవో రాము, డీపీవో స్వరూప, డీసీఎస్‌వో సరస్వతి, డీడబ్ల్యూవో జయంతి, డీఏవో రామారావు నాయక్, డీఎంహెచ్‌వో డాక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

9న డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత

టీజీ డీఎస్సీ-2024 ద్వారా జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా అర్హత సాధించిన 220 మందికి ఈ నెల 9వ తేదిన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేస్తారని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. టీచర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులను 9వ తేదీ ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ నుంచి ఐదు ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్‌కు తరలించాలని ఆదేశించారు. మరో మూడు నెలల్లో ఈ-ఆఫీస్ ఫైలింగ్ ప్రారంభంకానున్న నేపథ్యంలో ఆయా శాఖల జూనియర్ అసిస్టెంట్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించాలని తెలిపారు. ఈ నెల మూడో వారంలో జిల్లాలోని 20 గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించడానికి కేరళ నుంచి ప్రత్యేక బృందం వస్తుందని పేర్కొన్నారు. ఉపాధిహామీ, పెన్షన్ లబ్ధిదారుల రికార్డులు, రిజిస్టర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. చివరగా ఏపీజీవీబీ లింకేజీ ద్వారా జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు రూ.15 కోట్ల చెక్కును కలెక్టర్ రిజ్వాన్ బాషా పంపిణీ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి : యశస్వినీరెడ్డి

క్యాంప్ కార్యాలయంలో సంతకం చేస్తున్న యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, అక్టోబర్ 7: పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలో చండీహోమం నిర్వహించిన ఆనంతరం క్యాంప్ కార్యాలయాన్ని ఆమె పునః ప్రారంభించారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సంతకం చేశారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం, ఆపద వచ్చినా తనను స్వయంగా క్యాంప్ కార్యాలయంలో కలువొచ్చన్నారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తానని తెలిపారు.

గిరిజనుల సంక్షేమానికి పాటుపడుతా..

గిరిజనుల సంక్షేమానికి పాటుపడుతానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద తండా(కే) జీపీలో సేవాలాల్ మహరాజ్, మేరామా యాడీ విగ్రహ ప్రతిష్ఠాపనలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. మండల కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జాటోత్ నెహ్రూనాయక్, కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, గంజి ప్రసాద్‌రెడ్డి, ముద్దసాని సురేశ్, హనుమాండ్ల నరేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యానాయక్, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ధరావత్ సురేశ్‌నాయక్, నల్ల శ్రీరాం, ఎర్రబెల్లి రాఘవరావు, లావుడ్యా భాస్కర్, జలగం కుమార్ పాల్గొన్నారు.

జనగామకు తరలిన పంచాయతీ ఉద్యోగులు

బచ్చన్నపేట, అక్టోబర్ 7 : పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ ఉద్యోగులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జేఏసీ నేత కొమురెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్కో గ్రామ పంచాయతీలో నాలుగు నుంచి పది నెలల వేతనాలు ఇవ్వాల్సి ఉందన్నారు. దసరా పండుగ వస్తున్నా వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందిగా ఉందని ఆవేదన చెందారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు బాబుగౌడ్, ప్రభాకర్, నాగయ్య, లలిత, శ్రీనివాస్, సురేశ్, శ్రీనివాస్, ఆశోక్, చంద్రశేఖర్, రాజిరెడ్డి, రాజు, సిబ్బంది దయాకర్, కిష్టయ్య, దేవయ్య పాల్గొన్నారు.

దేవాదుల ఎత్తిపోతల పథకంతో సాగునీరు, మత్స్యసంపద

వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదులుతున్న వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్/జఫర్‌గఢ్, అక్టోబర్ 7 : కరువు ప్రాంతమైన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రెండు పంటలకు సాగునీరు అందించే లక్ష్యంతో నాడు దేవాదుల ఎత్తిపోతల పథకం చేపట్టామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. దీంతో బీడు భూములకు సాగునీరుతోపాటు మత్స్యకారులకు ఉపాధి లభిస్తున్నదని తెలిపారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని దేవాదుల రిజర్వాయర్‌లో వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత చేప పిల్లలను ఆయన వదిలారు. అనంతరం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మునిగెల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య మాట్లాడారు. సాగునీటి సమస్య పరిష్కారం కోసం నియోజకవర్గంలో ఏడు రిజర్వాయర్లు నిర్మించడంతో చేపల పెంపకంతో మత్స్య కారులు ఉపాధి పొందుతున్నారని వివరించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్ కార్యాలయంతోపాటు మహిళలకు కమ్యూనిటీ హాల్ కోసం నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం జూలై లేదా ఆగస్టులో చేప పిల్లలను పోయాలని, అప్పుడే మత్స్యకారులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. మత్స్య కారులు పొదుపును పాటిస్తూ, తమ పిల్లలకు మంచి విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో రాణాప్రతాప్, ఫిషరీస్ జిల్లా చైర్మన్ నీల రాజు, ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏసీపీ భీంశర్మ, మత్స్యసహకార సంఘం మహిళా అధ్యక్షురాలు గోనెల నర్సమ్మ, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, బూర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవితాల్లో సర్కారు వెలుగులు

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై చేప పిల్లలను అందిస్తున్నదని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం జఫర్‌గఢ్ మండల కేంద్రంలోని పెద్ద చెరువులో వారు గంగమ్మ తల్లికి పూజలు చేసి చేప పిల్లలను వదిలారు. అనంతరం మత్స్య సొసైటీ అధ్యక్షుడు అన్నెబోయిన భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మత్సకారులకు రూ.5 లక్షల ప్రమాద బీమాను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. జఫర్‌గఢ్ పెద్ద చెరువును ఆన్‌లైన్ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఎంపీ కడియం కావ్యను మత్స్య సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, డీపీవో రాణాప్రతాప్, ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దార్ శంకరయ్య, నాయకులు మంచాల ఎల్లయ్య, మత్స సొసైటీ జిల్లా అధ్యక్షుడు నీల రాజు పాల్గొన్నారు.

ధర్మాపురంలో కట్టమైసమ్మ తల్లికి బీఆర్ఎస్ శ్రేణుల పూజలు

కట్టమైసమ్మ ఆలయం వద్ద పూజలు చేస్తున్న నాయకులు

దేవరుప్పుల, అక్టోబర్ 7: మండలంలోని ధర్మాపురం ఊర చెరువు అలుగు పోయడంతో సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు కట్టమైసమ్మ తల్లికి పూజలు చేసి సంబురాలు జరుపుకున్నారు. స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి దేవాదుల నీరు విడుదల చేయడంతో ధర్మాపురం ఊర చెరువుకు చేరి అలుపుపోసింది. దీంతో యాసంగి పంటకు సాగునీటి సమస్య తీరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ గంగమ్మకు హారతినిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయార్‌రావు హయాంలో ప్రతి సంవత్సరం రెండు సార్లు చెరువులను నింపేవారని, ఈ సారి ఆలస్యంగా నీటిని విడుదల చేశారన్నారు. తామే స్వయంగా మాధాపురం శివారు నుంచి కాల్వలను బాగు చేసి ఊర చెరువుకు నీటిని తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు అనంతోజు కృష్ణమూర్తి, గండిపల్లి యాకయ్య, మాజీ ఎంపీటీసీ ఉపేందర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కన్నెబోయిన దేవరాజ్, కార్యదర్శి ఎడెల్లి యాకన్న, వార్డు సభ్యులు వంగాల యాకయ్య, జాటోత్ రాంచంద్రు, బానోత్ రెడ్యా, లింగ్యా, నూకల భిక్షం, వంగాల చిన యాదయ్య, దొపాటి సుధకార్, సైదులు, ఎల్లయ్య, మల్లయ్య, యూత్ అధ్యక్షుడు అనిల్, చినయాకయ్య, కంభంపాటి యాకయ్య పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 7 : డివిజన్ కేంద్రానికి చెందిన కేశోజు సత్తమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మాజీ వార్డు సభ్యుడు కొలిపాక వేణు మృతురాలి కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. 50 కిలోల బియ్యం అందించి అండగా నిలిచారు. కుటుంబానికి సానుభూతి తెలిపి చేయూతనందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలిపాక రమేశ్, శంకర్, రాజయ్య, సతీశ్, రమేశ్, చంద్రమోహన్, రాజు, అనిల్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు పలువురి శుభాకాంక్షలు

లింగాలఘనపురం, అక్టోబర్ 7 : స్థానిక తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రవీందర్‌ను మండలంలోని కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, సాదం విజయమనోహర్, బుర్రెడ్డి రాజిరెడ్డి, గుగ్గిళ్ల నర్సయ్య, చొక్కారెడ్డి, ఉపేందర్, బర్ల మాధవీ కుమార్, శ్రీకాంత్ ఉన్నారు.

ఆటోను ఢీకొన్న ట్రాక్టర్

ఇద్దరు కూలీలకు గాయాలు

రఘునాథపల్లి, అక్టోబర్ 7: కూలీలతో వస్తున్న ఆటోను ట్రాక్టర్ ఢీకొనడంతో ఇద్దరు గాయపడిన ఘటన మండలంలోని కోమల్ల (చింతలగూడెం) సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రవీందర్ వ్యవసాయ పనులు ముగించుకొని తన ట్రాక్టర్‌తో చింతలగూడెం నుంచి కోమల్లకు వస్తున్నాడు. ఇదే క్రమంలో జాఫర్‌గూడేనికి చెందిన జెల్లబోయిన మహిపాల్ తన ఆటోలో కూలీలను కోమల్లకు తీసుకెళ్తుండగా ట్రాక్టర్ ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న జెన్నబోయిన అండాలు, ప్రవళికు గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు.

ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారికి పూజలు మండపాల్లో అన్నదానం

అమ్మబావి ఉప్పలమ్మ ఆలయంలో అమ్మవారు

జనగామ, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ) : దేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా స్థానిక ఉప్పలమ్మ సహిత ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం 'శ్రీమహాలక్ష్మి' అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పూజారి వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, చిన్న వంశీకృష్ణ, శ్రీరాంరెడ్డి, ఒరుగంటి శ్రీనివాస్, గట్టు దామోదర్, ఆరుట్ల శోభ, అనంతరెడ్డి, మార్గం రవి, ఓరుగంటి ఆంజనేయులు తదిరులు పాల్గొన్నారు. మరోవైపు పాత బీట్ బజారు గణేశ్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో అయితా శ్రీకాంత్, బుస్సా పాండు, సోమ హన్మంతారావు, హరిప్రసాద్ లోహియా, బచ్చు అశోక్, మరియాల శ్రీకాంత్, గోవింద్ లోహియా, నర్సింగ్‌సా, పెద్ది సత్తు తదితరులు పాల్గొన్నారు.

గిర్నిగడ్డలో శరన్నవరాత్రులు..

గిర్నిగడ్డ అభయాంజనేయ స్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ఆరో వార్షికోత్సవ సందర్భంగా సోమవారం అమ్మవారు మహా చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక జైశ్రీరాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమార్చన చేశారు. దుర్గామాతకు మహిళలు పసుపు, కుంకుమ, అక్షింతలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి చంద్రశేఖరశర్మ, జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు శివరాజ్ యాదవ్, బింగి రమేశ్, సందీప్, అరుణ్, సంతోష్, నారం శ్రీధర్, వినయ్ కృష్ణ, మచ్చ రాజు, సంతోష్‌కుమార్, పాల్గొన్నారు.

గిర్నిగడ్డలో మహా చండీదేవి అలంకరణలో అమ్మవారు

పాతబీట్ బజార్‌లో భక్తులకు అన్నదానం

రికార్డులు సక్రమంగా ఉండాలి : డీఆర్డీవో

రికార్డులను పరిశీలిస్తున్న చంద్రశేఖర్

జనగామ రూరల్, అక్టోబర్ 7 : గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండాలని అదనపు డీఆర్డీవో చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం మండలంలోని వడ్లకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులను పరిశీలించేందుకు కేంద్రం నుంచి ప్రత్యేక అధికారులు వస్తున్నారని వెల్లడించారు. కూలీల హాజరు రిజిస్టర్లు, పనుల రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్, ఏపీవో భిక్షపతి, టీఏలు అనిల్, యాకూబ్, పంచాయతీ అధికారులు మనోహర్, శ్యామల, మధు, ఫీల్డ్ అసిస్టెంట్ అనిత, కారోబార్ సుదర్శన్ పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలి'

బచ్చన్నపేట, అక్టోబర్ 7 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు, మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం పడిందని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ అన్నారు. సోమవారం మండలంలోని నారాయణపూర్‌లో పార్టీ పతాకాన్ని బండ్రు మల్లయ్య ఆవిష్కరించిన అనంతరం గ్రామ మహాసభ నిర్వహించారు. కేంద్రం పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం పార్టీ గ్రామ కార్యదర్శిగా కర్రాజు పరశురాములును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, రాజు, రాములు, బాలయ్య, సుధాకర్, లక్ష్మణ్, సరిత, నజియా, మంజుల, హేమలత తదితరులు పాల్గొన్నారు.

తెలుగు కళాజాతరకు అంబాల శ్రీధర్‌గౌడ్

దేవరుప్పుల, అక్టోబర్ 7: ప్రపంచ తెలుగు సాహితీ కళాజాతర ఈ నెల 19, 20 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెం బుద్దాల కన్వెన్షన్‌లో జరుగనుంది. ఈ నేపథ్యంలో స్థానిక తహసిల్ ఆఫీస్‌లో జూనియర్ అసిస్